క్లుప్తంగా

షాద్‌నగర్‌లో ఐదు నామినేషన్లు

షాద్‌నగర్: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం ఐదుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట మాధవరావు తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్, బీజేపీ నుంచి అందెబాబయ్య, వీఆర్‌పీ నుంచి వినయ్‌కుమార్, స్వతంత్ర అభ్యర్థిగా మఠం శిధర్, డీఎస్పీ నుంచి బిక్షపతి నామినేషన్లను దాఖలు చేసినట్లు తెలిపారు.

పాదయాత్రగా శబరిమలకు



శబరిమలకు పాదయాత్ర ప్రారంభించిన స్వాములు

మొయినాబాద్‌రూరల్: శబరిమలకు పాదయాత్రగా ఇద్దరు స్వాములు బుధవారం బయలుదేరారు. అమ్డాపూర్ గ్రామానికి చెందిన జ్యోతీష్‌గౌడ్, మణికంఠ ఇరుముళ్లు కట్టుకొని అమ్డాపూర్ రక్తమైసమ్మ దేవాలయం నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా గురుస్వామి బల్వంత్‌రెడ్డి, మైపాల్‌రెడ్డిలు స్వాములకు ఇరుముళ్లు కట్టి పాదయాత్రను ప్రారంభించారు. అనంతరం గురుస్వాములు మాట్లాడుతూ అయ్యప్ప మాల ధరించిన స్వాములు నియమనిష్టలు పాటిస్తూ సన్మార్గంలో నడవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి కృష్ణ, మధు, విక్రమ్‌రెడ్డి, ప్రవీణ్, నరేశ్, అవినాశ్, బాల్‌రెడ్డి, చంద్రపాల్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



వైద్య శిబిరంలో రోగులకు పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

కొందుర్గు: ఐసీఐసీఐ లాంబార్డ్ హెల్త్ ఇన్సూరెన్స్, జై హనుమాన్ పొదుపు సంఘం సహకారంతో లీనస్ డైగ్నోస్టిక్ సెంటర్, కామినేని ఆసుపత్రి హైదరాబాద్ వైద్య బృందం బుధవారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేషస్పందన వచ్చింది. జిల్లేడ్‌చౌదరిగూడ మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామంలో ఈ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గుండె సంబంధిత, మధుమేహం, రక్తపోటు తదితర దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించి 120మందికి పరీక్షలు నిర్వహించారు. శస్త్ర చికిత్స అవసరం ఉన్నవారిని గుర్తించి హైదరాబాద్ ఆసుపత్రికి రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహ్మద్ మీర్జాబేగ్, లీనస్ డైరెక్టర్ డాక్టర్ అబ్దుల్ గఫూర్, సీఓఓ స్నేహ, వైద్య సిబ్బంది వెంకట్, రేణుక, గౌస్‌పాషా, హెల్త్ ఇన్సూరెన్స్ మేనేజర్ శ్రీనివాస్ రావు, హెల్త్ అడ్వైజర్ ఉపసర్పంచ్ శేఖర్, గ్రామస్తులు హన్మంతు రెడ్డి, వెంకట్‌రామ్ రెడ్డి, వీరారెడ్డి, పాండు, నారాయణ, యాదిరెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి తోటమాలి మృతి

శంకర్‌పల్లి: పురుగుల మందు తాగి తోటమాలి మృతి చెందిన సంఘటన ప్రొద్దటూరు గ్రామ శివారులోని ప్రగతి రిసార్ట్స్‌లో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరుకు చెందిన భాస్కర్ రావు(40) పదిహేనేళ్లుగా తోటమాలి చేసుకుంటూ ప్రగతి రిసార్ట్స్‌లోని కూలీల నివాస సముదాయంలో ఉంటున్నాడు. ఈ క్రమంలో అతను మద్యానికి బానిసయ్యాడని వారు పేర్కొన్నారు. దీంతో అతను తన నివాసంలోనే పురుగుల మందు తాగి మృతి చెందారన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

శతాధిక వృద్ధురాలి మృతి



రాజమ్మ (ఫైల్)

శంకర్‌పల్లి: మండలంలోని మహాలింగపురం గ్రామంలో శతాధిక వృద్ధురాలు బుధవారం ఉదయం మృతి చెందారు. గ్రామానికి చెందిన మారెపల్లి రాజమ్మ(118) మూడు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ తనువు చాలించారు. ఆమెకు కొడుకు, ముగ్గురు మనుమళ్లు, మనుమరాళ్లు ఉన్నారు.

నేడు త్రిపుర గవర్నర్‌కు ఆత్మీయ పౌర సన్మానం

మన్సూరాబాద్: త్రిపుర గవర్నర్‌గా ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన నల్లు ఇంద్రసేనా రెడ్డికి రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో గురువారం ఆత్మీయ పౌర సన్మానం నిర్వహిస్తామని రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్ట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్‌లోని ఎంఈరెడ్డి గార్డెన్స్‌లో సాయంత్రం 6 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో రాజకీయాలకు అతీతంగా రెడ్డి కులస్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

కాంగ్రెస్‌దే అధికారం

- పీసీసీ కార్యదర్శులు పీసరి సురేందర్‌రెడ్డి, ఎస్ రాంరెడ్డి
- పలు గ్రామాల్లో ప్రచారం



మొయినాబాద్‌రూరల్: మాట్లాడుతున్న షాబాద్ దర్శన్



షాబాద్: తాళ్లపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పీసరి సురేందర్‌రెడ్డి

మొయినాబాద్‌రూరల్: రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తుందని, చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడమే కాకుండా అధికారం ఖాయమని పీసీసీ కార్యవర్గ సభ్యుడు షాబాద్ దర్శన్, జిల్లా మత్స్యకార్మిక సంఘం చైర్మన్ మహేందర్‌ముదిరాజ్‌లు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ నియోజకవర్గంలో చూసినా, ఏ గ్రామంలో వెళ్లినా ప్రజలు మార్పును కోరుకుంటున్నారని వారన్నారు. మండల అధ్యక్షుడు మాణయ్య, మహేందర్‌ముదిరాజ్, బాలకృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మర్రి రవీందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, కేబుల్ రాజు, రాంరెడ్డి, పాటి తదితరులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లిలో..

శంకర్‌పల్లి: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని పీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఉదయ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి భీంభరత్‌కు మద్దతుగా బుధవారం శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలోని పలు వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు ప్రకాశ్‌గుప్తా పాల్గొన్నారు.

షాబాద్‌లో..

షాబాద్: ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, సీనియర్ నాయకుడు జోగు వెంకటయ్య అన్నారు. లక్ష్మరావుగూడ గ్రామంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడేది కాంగ్రెస్ మాత్రమేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో పామెన నర్సింహులు, రావుల మల్లయ్య, ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కి పట్టం కట్టడం ఖాయం..

ఎన్నికల్లో కాంగ్రెస్‌కి పట్టం కట్టడం ఖాయమని పీసీసీ రాష్ట్ర కార్యదర్శులు పీసరి సురేందర్‌రెడ్డి, ఎస్.రాంరెడ్డి, మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ అన్నారు. నాగర్‌గూడ, తాళ్లపల్లి, తిమ్మారెడ్డిగూడ ఏట్ల ఎర్రవల్లి, రేగడిదోస్వాడ, మక్తగూడ, తిర్మలాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి పాలన నడుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంటారెడ్డి, మహిళ అధ్యక్షురాలు అశ్విని, ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, జయమ్మ వెంకట్‌రెడ్డి, జోగు వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యం

- అభివృద్ధిని చూసి ఓటేయండి
- ఎమ్మెల్యే అంజయ్యయాదవ్
- కొందుర్గు, మొయినాబాద్‌రూరల్‌లో పార్టీ ప్రచారం



మొయినాబాద్‌రూరల్: హిమాయత్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న రవియాదవ్

కొందుర్గు: తాము గ్రామాల్లో చేసిన అభివృద్ధిని చూసి ఓటేయ్యాలని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆయన కొందుర్గు మండలంలోని ఆగిర్యాల, వెంకిర్యాల, లక్ష్మీదేవునిపల్లి, తంగెళ్లపల్లి, విశ్వనాథ్‌పూర్, చెర్కుపల్లి, గంగన్నగూడలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన పదేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలఅధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రాజేశ్ పటేల్, పీఏసీఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే గెలిపిస్తుంది..

షాద్‌నగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ చేసిన అభివృద్ధిని చూసే ఆయన్ను తిరిగి గెలిపిస్తారని మండల బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీలోని ఆయా వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దేవేందర్‌యాదవ్, కోస్గి శ్రీనివాస్, రవీందర్, శ్రావన్, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్‌రూరల్‌లో..

మొయినాబాద్‌రూరల్: రాష్ట్రంలో పదేళ్ల ఉత్తమ పాలన, అభివృద్ధిని గుర్తించి మళ్లీ బీఆర్‌ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముదిగొండ రవియాదవ్ పేర్కొన్నారు. హిమాయత్‌నగర్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య తరఫున నాయకులు, కార్యకర్తలు జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిమాయత్‌నగర్ ఉపసర్పంచ్ శ్యామ్‌రావు, షాబాద్ మధు, షాబాద్ దర్శన్, రాఘవేందర్, కుమ్మరి దర్శన్, తదితరులు పాల్గొన్నారు.

మూడో సారి విజయం తథ్యం..

శంకర్‌పల్లి: చేవెళ్ల బీఆర్‌ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య మూడో సారి విజయం తథ్యమని శంకర్‌పల్లి ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి కొండకల్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండకల్ ఎంపీటీసీ బద్దం సురేందర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పాపారావు, మండల బీర్‌ఎస్ అధ్యక్షుడు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్ర భవిష్యత్



చేవెళ్ల: బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ ఎంపీటీసీ తిప్పని సుజాత, కాంతారెడ్డి

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఇన్‌చార్జి పి కార్తీక్‌రెడ్డి
- కాంగ్రెస్, బీజేపీ నాయకుల చేరికలు

చేవెళ్ల: బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్ర భవిష్యత్ ఉంటుందని కాంగ్రెస్, బీజేపీల నుంచి పెద్ద ఎత్తున పార్టీలోకి చేరుతున్నారని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఇన్‌చార్జి పి.కార్తీక్‌రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం వేరువేరుగా గుండాల ఎంపీటీసీ తిప్పని సుజాత శివారెడ్డి, యువ నాయకుడు తిప్పని కంతారెడ్డిలు పెద్ద సంఖ్యలో తన అనుచరులతో, మండలంలోని వెంకన్న గూడ గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొండన్నోళ్ల రాంరెడ్డి తన అనుచరులు వంద మందితో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి, ఎం. బాల్‌రాజ్, క్రిష్టారెడ్డి, పి.ప్రభాకర్, శివానందం, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్‌లో..

మొయినాబాద్: మొయినాబాద్‌కు చెందిన ఏకే గ్రూప్ చైర్మన్ అన్వర్‌ఖాన్ బుధవారం దేశమొళ్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేశారు. వారు ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి అందరూ బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి అనంతరెడ్డి, మైనార్టీ నేత షేక్ మహబూబ్ పాల్గొన్నారు.

మా మేనిఫెస్టోను కాపీ కొట్టారు

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి



ప్రచారంలో మాట్లాడుతున్న హరినాథ్‌రెడ్డి

కొత్తూరు: మా మేనిఫెస్టోను బీఆర్‌ఎస్ నాయకులు కాపీ కొట్టి విడుదల చేశారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి పేర్కొన్నారు. పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌కు మద్దతుగా ఆయన బుధవారం ప్రచారం నిర్వహించారు. దేశంలో ఎక్కడా జరగని అభివృద్ధి తెలంగాణలో జరిగిందని బీఆర్‌ఎస్ నాయకులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దేశంలో ప్రాజెక్టుల పేరుతో ఏ రాష్ట్రంలో చేయని అవినీతి లక్షల కోట్ల ప్రజాధనాన్ని బీఆర్‌ఎస్ నాయకులు దోచుకున్నారని ఆయన ఆరోపించారు. బీఆర్‌ఎస్ పాలనలో నిర్మించిన ఏ ప్రాజెక్టు కూడా నాణ్యతగా లేదన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయా సంక్షేమ, అభివృద్ధి పథకాలతో పరోక్షంగా కేసీఆర్ కుటుంబ సభ్యులు ఆర్థికంగా లాభ పడ్డారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో జె. సుదర్శన్‌గౌడ్, వీరమోని దేవేందర్‌ముదిరాజ్, దయానంద్‌గుప్తా, రాందాస్‌నాయక్, జగన్, విజయపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం



శుభోదయ కాలనీలో బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్ అభ్యర్థి సుధీర్‌రెడ్డి

చంపాపేట/ఎల్‌బీనగర్/మన్సూరాబాద్/వనస్థలిపురం: రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమ ఎల్‌బీనగర్ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ ప్రాంతంలోని శుభోదయ కాలనీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను నిత్యం కాలనీవాసులతో మమేకమై వారి కష్ట సుఖాలలో పాలు పంచుకోవటమే కాకుండా నియోజకవర్గంలోని పలు కాలనీల్లో ఉన్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించానని తెలిపారు. మరోమారు ఎమ్మెల్యేగా విజయం సాధిస్తే మిగిలిన కొన్ని సమస్యలు కూడా పరిష్కరిస్తానని స్పష్టం చేశారు. ఇతర పార్టీ అభ్యర్థుల మోసపూరిత ప్రకటనలు, ప్రలోభాలకు లొంగకుండా వారికి ఓటుతో ధీటైన సమాధానం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా గొరిగే శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో పలు పార్టీలకు చెందిన 200 మంది యువకులు సుధీర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. అలాగే, బీఎన్‌రెడ్డి నగర్ కాలనీలో పార్టీ అధ్యక్షుడు కటికరెడ్డి అరవిందరెడ్డి అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో, కర్మన్‌ఘాట్ ఆనంద్ ఫంక్షన్‌హాల్‌లో రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ ఓరుగంటి వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ కులాల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఎంఈరెడ్డి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సబ్బండ వర్గాల సంఘీభావ సమావేశానికి సుధీర్‌రెడ్డి హాజరయ్యారు. అలాగే, ఆటోనగర్‌లోని డంపింగ్ యార్డ్ సమస్యను ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పరిష్కరించిన నేపథ్యంలో పలు కాలనీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం వనస్థలిపురంలోని ఓ కాన్ఫరెన్స్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న సుధీర్‌రెడ్డి తాను చేసిన అభివృద్ధిని చేసి మరోసారి తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని కోరారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలే రక్ష

- ప్రజల ఆశీర్వాదంతో గెలుపు ఖాయం
- బిజెపి అభ్యర్థి అందెబాబయ్య



షాద్‌నగర్‌రూరల్: ర్యాలీలో ప్రజలకు అభివాదం చేస్తున్న కేంద్ర మంత్రి శర్వానంద్ సోనవాల్, అందెబాబయ్య

షాద్‌నగర్‌రూరల్: బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌ను జనం నమ్మే పరిస్థితిలో లేరని, ప్రజలందరి చూపు బీజేపీ వైపే ఉందని అభ్యర్థి అందెబాబయ్య అన్నారు. బుధవారం అసెంబ్లీ స్థానానికి అందెబాబయ్య నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఎలికట్ట భవానీమాత దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని ఏబీ కాంప్లెక్స్‌నుంచి ముఖ్యకూడలి మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు. అందెబాబయ్యకు మద్దతుగా కేంద్రమంత్రి శర్వానంద్ సోనవాల్ హాజరై ర్యాలీలో పాల్గొన్నారు. నామినేషన్ అనంతరం అందెబాబయ్య మాట్లాడుతూ ప్రధాని మోదీ పాలనలో ప్రజలందరూ సుఖశాంతులతో జీవిస్తున్నారన్నారు. బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందన్నారు. తొమ్మిదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిపోయిందని విమర్శించారు. జిల్లా అధ్యక్షుడు బొక్కానర్సింహ్మారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ విజయకుమార్, శ్రీవర్ధన్‌రెడ్డి, కక్కునూరివెంకటేశ్ గుప్తా, చెందిమహేందర్‌రెడ్డి, కమ్మరిభూపాలాచారి, తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్‌రూరల్‌లో..

మొయినాబాద్‌రూరల్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీజేపీకి రక్ష అని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చనువెల్లి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. అమ్డాపూర్, కాశీంబౌలి, బాకారం ఆయా గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చనువెల్లి ప్రభాకర్‌రెడ్డి, గున్నాల గోపాల్ రెడ్డిలు ఆయా గ్రామాల్లో గడపగడపకు తిరుగుతూ బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రవీందర్, సుధాకర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీదే అధికారం...

షాబాద్: రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కేఎస్ రత్నం భార్య ప్రమీల అన్నారు. చిన్న సోలీపేట్, పెద్ద సోలీపేట్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేవెళ్ల అభివృద్ధిని విస్మరించిన బీఆర్‌ఎస్‌కు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగురవేయాలని కార్యకర్తకు ఆమె సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని, నిరుద్యోగులకు నిరుద్యోగభృతి ఇస్తామని చెప్పి బీఆర్‌ఎస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. క్యామ నారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీధర్‌రెడ్డి, బీజేవైఎం స్వచ్ఛ భారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల రెబల్ అభ్యర్థిగా సున్నపు వసంతం

చేవెళ్ల: చేవెళ్ల అసెంబ్లీకి కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా సున్నపు వసంతం నామినేషన్ వేశారు. బుధవారం చేవెళ్ల రిటర్నింగ్ కార్యాలయంలో ఒక్కటే నామినేషన్ వచ్చినట్లు రిటర్నింగ్ అధికారి సాయిరాం తెలిపారు.

కార్యకర్తల అభీష్టం మేరకే నామినేషన్: సున్నపు వసంతం

కాంగ్రెస్‌లో గత కొనేళ్లుగా పనిచేసిన తనకు పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో ఎన్నికల బరిలో ఉండాలని తన శ్రేయోభిలాసులు, కార్యకర్తలు కోరడంతోనే నామినేషన్ వేసినట్లు సున్నపు వసంతం తెలిపారు. బుధవారం చేవెళ్ల వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి పెద్ద సంఖ్యలో తన అనుచరులు అభిమానులతో ఆయన నామినేషన్ వేసేందుకు తరలి వచ్చారు. తాను నామినేషన్ వేస్తున్న విషయాన్ని తెలుసుకున్న తన అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి తనకు మద్దతు తెలిపారని ఆయన చెప్పారు.

ఆర్థికంగా ఎదగాలి

మండల పశువైద్య అధికారులు శ్రీలతరెడ్డి, దేవిరెడ్డి



టీకాలు వేస్తున్న శ్రీలతరెడ్డి

మొయినాబాద్‌రూరల్: గ్రామాల్లో మేకలు, గొర్రెల పెంపకం దారులు వాటి సంతతిని పెంచుకొని ఆర్థికంగా ఎదగాలని మండల పశువైద్య అధికారి శ్రీలతరెడ్డి, డాక్టర్ దేవిరెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం తోల్‌కట్టలో శ్రీలతరెడ్డి, కాశీంబౌలిలో దేవీరెడ్డిలు పీపీఆర్ వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ జీవాలను కాపాడుకున్నప్పుడే వాటి సంతతి పెరిగి ఆర్థికంగా ఎదగొచ్చని వారు తెలిపారు.

పార్టీకి పూర్వ వైభవం తెస్తాం



కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ నాయకులు

- ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్
- చేవెళ్లలో పలు పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిక

చేవెళ్ల: కాంగ్రెస్‌కి పూర్వ వైభవం తెస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్ అన్నారు. చేవెళ్ల పార్టీ కార్యాలయంలో బుధవారం పామెన, ఎర్రోని కోటాల అంతారం, కందవాడ గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి వీరేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఆగిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రావాలని బలంగా కోరుకుంటున్నారన్నారు. ముడిమ్యాల పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎర్ర మల్లేశ్, అతని అనుచరులు, పార్టీలో చేరారు. నియోజకవర్గం సమన్వయ కమిటీ అధ్యక్షుడు చింపుల సత్యనారాయణ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్, పాల్గొన్నారు.

రాజేందర్‌రెడ్డి ఆశయసాధనకు కృషి

మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి



నివాళులర్పిస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి

షాబాద్: దివంగత నేత పట్నం రాజేందర్‌రెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తామని మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం దివంగత నేత పట్నం రాజేందర్‌రెడ్డి జయంతి సందర్భంగా షాబాద్ మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ క్యాంపు కార్యాలయంలో ముద్దెంగూడ, గొల్లూరుగూడ గ్రామాల్లో రాజేందర్‌రెడ్డి విగ్రహాలకు చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, జెడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డిలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోనే షాబాద్ మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. మా అన్న దివంగత నేత పట్నం రాజేందర్‌రెడ్డి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, పేదల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేసేవాడని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరు నర్సింగ్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు నక్క శ్రీనివాస్‌గౌడ్, పొన్న నర్సింహారెడ్డి, వెంకటయ్య, సహకార సంఘం చైర్మన్ చల్లా శేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ మల్లేశ్, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా లీగల్ అడ్వైజర్ పీసరి సతీష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.